GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 291 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 21.04.2025 | పేజీలు : 4

## 22న ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు




**టీ మీడియా, ఏప్రిల్ 20,హైదరాబాద్:** తెలంగాణలో ఇంటర్మీడి యట్ విద్యార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్న టీజీ ఇంటర్ ఫలితాలను విడుదల చేసేందుకు ఇంటర్మీడియట్ బోర్డ్ సిద్ధమైంది. ఏప్రిల్ 22వ తేదీన టీఎస్ ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేయనున్నారు. ఈ ఫలితాలను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చేతుల మీదుగా విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డ్ తెలిపింది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేయనున్నారుఏప్రిల్ 22వ తేదీన నాంపల్లి లోని ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో ఉదయం 11 గంటలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క టీజీ ఇంటర్మీడియట్ ఫలితాలను విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య సహా అధికారులు పాల్గొన నున్నారు. ఇంటర్ ఫలితా లు నేరుగా ఇంటర్మీడియట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://tgbie.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. ఫలితాలు విడుదలైన తర్వార విద్యార్థులు తమ హాల్ టికెట్ నెంబర్ , పుట్టిన తేదీ ఎంటర్ చేసి ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

## చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

### కుటుంబసభ్యుల మధ్య సీఎం కేక్ కట్



**టీ మీడియా, ఏప్రిల్ 20,అమరావతి:** టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు 75వ పుట్టిన రోజు వేడుకల సంబరాలను అంబరాన్నంటించారు తెలుగు తమ్ముళ్లు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ విదేశాల్లోని చంద్రబాబు అభిమానులు, టీడీపీ కార్యకర్తలు వేడుకలు చేసుకున్నారు. విదేశాల్లో కుటుంబసభ్యుల మధ్య సీఎం చంద్రబాబు కేక్ కట్ చేశారు. పార్టీ జాతీయ కార్యాలయంలోనూ ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు.చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు ప్రధాని మోదీ. చంద్రబాబు తనకు మంచి స్నేహితుడన్నారు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి ఏపీ అభివృద్ధికి చంద్రబాబు చేస్తున్న కృషి ప్రశంసనీయమంటూ ఎక్స్‌లో మోదీ ట్వీట్ చేశారు.రాష్ట్ర ప్రగతి పునర్జీవింప చేయడం చంద్రబాబుకే సాధ్యమన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్. పాలనాదక్షునికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలంటూ.. విషెస్ చెప్పారు. చంద్రబాబు వ్యవస్థలను నడిపే విధానం స్ఫూర్తిదాయకమన్నారు పవన్. చంద్రబాబు అంటేనే లెజెండ్. తనకు స్ఫూర్తిదాయకం కూడా ఆయనే అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు మంత్రి లోకేష్.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్. చంద్రబాబు ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవితం గడపాలంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు జగన్.తెలుగు ప్రజల ప్రగతికి మార్గనిర్దేశకుడిగా, ఆధునిక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి శిల్పిగా, రాజకీయాల్లో నైతికతకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబుకి జన్మదిన శు భాకాంక్షలు అంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు ఎమ్మెల్యే బాలయ్య. ఎన్నో విప్లవాత్మక మార్పులను చూచించి.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా చేస్తున్న దీక్ష ప్రతి తరానికీ ప్రేరణగా నిలుస్తుందన్నారు.చంద్రబాబు అసెంబ్లీ ప్రసంగాల పుస్తకావిష్కరణ కూడా జరిగింది. చంద్రబాబు నిత్య విద్యార్థిని అన్నారు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు. నారా అంటే రాజకీయ డిక్షనరీ. చంద్రబాబు నిరంతరం ప్రజల కోసమే ఆలోచిస్తారంటూ కొనియాడారు టీడీపీ నేతలు.విజయవాడలో చంద్రబాబు భారీ కటౌట్‌కు పూలాభిషేకం నిర్వహించి.. టీడీపీ నేతలు కేక్ కట్ చేశారు. దేశంలో ఎంతమంది నాయకులున్నా చంద్రబాబే లెజెండ్ అన్నారు బుద్ధా వెంకన్న. సీఎం చంద్రబాబు పుట్టినరోజు వేడుకలను తిరుమలలో ఘనంగా నిర్వహించారు టీడీపీ నేతలు. అఖిలాండం దగ్గర టీడీపీ నేత శ్రీధర్ వర్మ 750 కొబ్బరి కాయలు కొట్టారు. ఏడున్నర కిలోల కర్పూరం వెలిగించి పూజలు చేశారు. చంద్రబాబు లాంటి నాయకుడు లభించడం తెలుగువారి అదృష్టమన్నారు మెగాస్టార్ చిరంజీవి. కృషి, పట్టుదల, అంకిత భావం ఉన్న గొప్ప నాయకులు చంద్రబాబు. ఆయన కనే కలలు నెరవేర్చే శక్తిని ప్రసాదించాలని దేవుడిని ప్రార్థిస్తున్నానంటూ చిరంజీవి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోహన్‌బాబు, రాఘవేంద్రరావు, సోనూసూద్, నాగవంశీ, గోపీచంద్ మలినేని సహా అనేక మంది సినీ ప్రముఖులు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు.విజన్ 2047 థీమ్‌తో విశాఖ సాగరతీరంలో రూపొందించిన సీఎం చంద్రబాబు సైకత శిల్పం విశేషంగా ఆకట్టుకుంటుంది.వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్ పర్సన్ ప్రణవ గోపాల్ ఈ సైకత శిల్పాన్ని రూపొందించారు. నరసింహం అనే కళాకారుడు ఈ సైకత శిల్పాన్ని అందంగా తీర్చిదిద్దారు.

## బీఆర్ఎస్‌లో...

# బీఆర్ఎస్ఎల్పీ లొల్లి

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్..? కేటీఆర్..?

### ప్రతిపక్ష పార్టీలో పదవి కోసం పోటీ



**టీ మీడియా,ఏప్రిల్ 20,హైదరాబాద్ బ్యూరో:** సాధారణంగా అధికార పార్టీలో పదవుల కోసం పోటీ ఉంటుంది. ఒక్కోసారి కుమ్ములాటలు కూడా జరుగుతుంటాయి. కానీ, ఇక్కడ ప్రతిపక్ష పార్టీలో కీలకమైన పదవి కోసం పోటీ ఏర్పడటం.. సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మూడింట్లో రెండు ఆల్రెడీ ఫిక్సయిపోగా... మిగిలిన ఒక్క పోస్టు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ ఏర్పడింది? ఇంతకీ ఏంటా పదవి? ఎందుకా సస్పెన్స్?

ప్రతిపక్ష పార్టీలో కీలకమైన పదవి కోసం పోటీ ఏర్పడటం.. సర్వత్రా ఆసక్తి రేపుతోంది. మూడింట్లో రెండు ఆల్రెడీ ఫిక్సయిపోగా మిగిలిన ఒక్క పోస్టు ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ ఏర్పడింది? ఇంతకీ ఏంటా పదవి? ఎందుకా సస్పెన్స్? తెలుసుకుందాం.తెలంగాణలో ఎన్నికల ఫలితాల తర్వాత ప్రతిపక్షానికి పరిమితమైన బీఆర్ఎస్.. అసెంబ్లీలో తమ నాయకుడు ఎవరనే విషయాన్ని ఈజీగానే తేల్చేసింది. గులాబీదళానికి సభలో నాయకుడిగా, ప్రతిపక్షనేతగా కేసీఆరే ఉంటారని ప్రకటించింది. అయితే, బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత ఎవరన్నదే ఇప్పటికీ తేలలేదు. అసలే, ప్రతిపక్ష పార్టీకి దక్కేది చాలా తక్కువ పదవులు. అసెంబ్లీలో ఫ్లోర్ లీడర్, డిప్యూటీ ఫ్లోర్ రీడర్.. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్.. పదవులు ప్రతిపక్షానికి ఉంటాయి. శాసనమండలిలో కూడా ప్రతిపక్ష నేత, పార్టీ ఉపనేత పదవులు ఉంటాయి. అయితే, ఇప్పటికే అసెంబ్లీలో బీఆర్ఎస్ నాయకుడిగా కేసీఆర్ ఉన్నారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పదవిని.. కండువా మార్చిన అరికెపూడి గాంధీకి ఇచ్చేశారు. దీంతో, ఇప్పుడు మిగిలింది బీఆర్ఎస్ఎల్పీ ఉప నాయకుడి పదవి. అది ఎవరికి ఇస్తారనేదే.. అటు పార్టీవర్గాల్లోనూ, ఇటు రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.అసెంబ్లీకి కేసీఆర్ ఎలాగూ రెగ్యులర్‌గా రావడం లేదు కాబట్టి.. ఆయనలేనప్పుడు ఆ బాధ్యతలను, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తీసుకోవచ్చు. అప్పుడు, బీఆర్ఎస్ తరపున అసెంబ్లీలో మాట్లాడేందుకు ఎక్కువ సమయం కూడా దొరుకుతుంది. దీంతోపాటు ప్రోటోకాల్ కూడా.. బీఆర్ఎస్ఎల్పీ నాయకుడి తరహాలోనే ఉంటుంది. అంతేకాదు, రెండు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టులను నియమించుకునే అవకాశం కూడా ఉంటుంది. అందుకే, తమ పార్టీ తరపున ఇద్దరు డిప్యూటీ ఫ్లోర్ లీడర్లను నియమిస్తామంటూ.. గత బడ్జెట్ సమావేశాల్లోనే కేసీఆర్ చెప్పారు. దీంతో, ఆ పదవులు ఎవరికి దక్కొచ్చనే విషయంలో ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది.పార్టీలో నెంబర్ టుగా ఉన్న ఇద్దరు నేతల్లో ఒకరికి.. అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టు దక్కుతుందనే చర్చ జరిగింది. మరో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టు.. కడియం శ్రీహరికి ఇస్తారనే ముచ్చట అప్పట్లో వినిపించింది. అయితే అనూహ్యంగా ఆయన పార్టీ మారడంతో.. ఉపనేత నియామకం అక్కడే ఆగిపోయింది. ఈలోపే, అసెంబ్లీలో విప్‌గా ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌ను.. కౌన్సిల్‌లో విప్‌గా సత్యవతి రాథోడ్‌ని నియమించారు కేసీఆర్. కానీ ఇప్పటివరకూ అసెంబ్లీలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ నియామకాలు మాత్రం జరపలేదు.ఈ రెండు పదవుల్లో ఒకటి కేటీఆర్, మరొకటి హరీష్‌కు ఇవ్వొచ్చన్న చర్చ మొదలైంది. కానీ, అలా చేస్తే కుటుంబ పెత్తనం అనే ఆరోపణలు రావచ్చని కేసీఆర్ భావించినట్టు తెలుస్తోంది. ఈ ఇద్దరు అగ్రనేతల మధ్య పోటీ తీవ్రంగా ఉండటంతో.. ఏడాదిన్నర గడుస్తుననప్పటికీ అధినేత నిర్ణయం తీసుకోలేకపోతున్నట్టు తెలుస్తోంది. కేటీఆర్, హరీష్‌లలో ఎవరికైనా ఒక డిప్యూటీ పోస్టు ఇచ్చి తలసాని, సబితారెడ్డి, జగదీశ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డిలలో ఒకరికి.. మరో డిప్యూటీ పోస్టు ఇచ్చే అవకాశం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది.కౌన్సిల్లో అపోజిషన్ లీడర్‌గా మధుసూదనాచారి, డిప్యూటీ చైర్మన్‌గా బండ ప్రకాష్.. ఇద్దరు బీసీనేతలే ఉన్నారు. అక్కడ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్ట్‌ని ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి కేటాయించాలనే డిమాండ్ కూడా ఉంది. మొత్తానికి, బీఆర్ఎస్‌లో కీలకమైన డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పోస్టుకోసం ఇద్దరు అగ్ర నేతల్లో .. బయట కనిపించని పోటీ ఉందనేది మాత్రం స్పష్టంగా తెలుస్తోంది. దీన్ని అధినేత ఎలా హ్యాండిల్ చేస్తారో చూడాలి మరి.

## ఈ ఏడాదిలోనే ఉపఎన్నికలు

### అంతా సిద్ధంగా ఉండండి

### బీఆర్ఎస్ నేత కేటీఆర్ కీలక వ్యాఖ్యలు




**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్:** ఉప ఎన్నికలు ఈ ఏడాదిలోనే వస్తాయని అందరూ సిద్ధంగా ఉండాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. అత్తాపూర్? డివిజన్ కాంగ్రెస్ నేత వనం శ్రీరామ్‌రెడ్డి ఇవాళ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కేటీఆర్ కాంగ్రెస్, బీజేపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వడంతో తినే కంచంలో మన్ను పోసుకున్నట్లయిందని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలన్నీ బోగస్, ఆరు గ్యారంటీల్లో ఒకటి కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. బస్సుల్లో ఆడవాళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ చెప్పారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పూర్తిగా క్షీణించిందన్నారు. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలున్న కాంగ్రెస్ నేతలను హైడ్రా ముట్టుకోదని ధ్వజమెత్తారు. గత ఎన్నికల్లో ఓటమి బీఆర్ఎస్ కంటే ప్రజలే ఎక్కువ నష్టపోయారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీలు రెండూ ఒకటేనని విమర్శించారు. కౌన్సిల్ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ బాయ్‌కాట్ చేస్తుందని కేటీఆర్ తెలిపారు. బీజేపీ, ఎంఐఎం పార్టీలకు మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు.

## రాజులు లేరు- ఫాసిజం వద్దు

### ట్రంప్‌నకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు




**టి మీడియా, ఏప్రిల్ 20, ఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా మరోసారి దేశవ్యాప్తంగా ఆందోళనకారులు నిరసనలు చేపట్టారు. నగర వీధుల్లోకి వచ్చి ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ తమ అధ్యక్షుడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

**వలసదారులకు స్వాగతం**

న్యూయార్క్‌లోని ప్రధాన గ్రంథాలయం వెలుపల జనం గుమిగూడి, 'అమెరికాలో రాజులు ఎవరూ లేరు', 'ఈ దౌర్జన్యాన్ని ఎదిరించండి', 'ఫాసిజం వద్దు' అంటూ నినాదాలు చేశారు. తాత్కాలిక వలసదారులకున్న చట్టపరమైన నివాస హోదాను రద్దు చేయడం, వారిని బహిష్కరించడంపై నిరసనకారులు మండిపడ్డారు. 'ఎలాంటి భయం లేదు- వలసదారులకు స్వాగతం' అంటూ నినాదాలు చేశారు. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా డొనాల్డ్? ట్రంప్ పాలన సాగుతోందని మండిపడ్డారు. ట్రంప్ తన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.ఎఫ్-1 విద్యార్థి వీసా ముగిసినప్పటికీ అమెరికాలోనే ఉంటున్న పాలస్తీనాకు చెందిన విద్యార్థిని లెకా కోర్డియాను అక్కడి అధికారులు అరెస్టు చేశారు. మరో పాలస్తీనా విద్యార్థిని కూడా అంతకు ముందు అదుపులోకి తీసుకున్నారు. వారిని వెంటనే విడుదల చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, వీసా రద్దు అవుతున్న వారిలో ఎక్కువ మంది భారతీయ విద్యార్థులే ఉంటున్నారు. ఇప్పటివరకు మొత్తంగా వీసా రద్దుల్లో దాదాపు 50శాతం మంది భారతీయులవేనని అమెరికన్ ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోషియేషన్ తెలిపింది.

**పెరుగుతున్న అసంతృప్తి**

ట్రంప్ పని తీరును నిరసిస్తూ ఇటీవల అమెరికా ప్రజలు దేశమంతటా ర్యాలీలు నిర్వహించిన సంగతి తెలిసిందే. న్యూయార్క్ నుంచి అలస్కా దాకా వీధుల్లోకి వచ్చిన జనం 'హ్యాండ్సాఫ్' అంటూ నినదించారు. రిపబ్లికన్ పార్టీ పాలన ప్రారంభమయ్యాక జరిగిన అతి పెద్ద నిరసనగా ఇది నిలిచింది.పౌర హక్కుల సంఘాలు, కార్మిక సంఘాలు, ఎల్‌జీబీటీక్యూ సంస్థలు, న్యాయవాద సంఘాలు, సీనియర్ సిటిజన్లు, ఎన్నికల సంస్కరణల సంఘాల ఆధ్వర్యంలో 50 రాష్ట్రాల్లోని 1,200 ప్రాంతాల్లో చేపట్టిన ఈ 'హ్యాండ్సాఫ్' ఆందోళనలకు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది. అయితే శాంతియుతంగానే ప్రజలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. తాజాగా మరోసారి ట్రంప్‌నకు వ్యతిరేకంగా ప్రజలు నిరసనలకు దిగడం గమనార్హం.

## కొత్త రేషన్ కార్డులో పేరు చేర్చడం అంత ఈజీ కాదు గురూ

**టి మీడియా, ఏప్రిల్ 20,హైదరాబాద్ బ్యూరో:** రేషన్ కార్డుల సర్వేలో వెలుగుచూస్తున్న సాంకేతిక సమస్యలు - పిల్లల వివరాలను యాప్ ఒక్కోసారి తీసుకోవడం లేదని సమాచారం - పాత కార్డుల్లో ముందే పేర్లు తొలగిస్తే రేషన్ బియ్యం బంద్ అవుతాయని భయంకొత్త రేషన్ కార్డుల కోసం చాలా మంది ఎదురుచూస్తున్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు పాత కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ కోసం సర్వే చేస్తున్నారు. ప్రజాపాలన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శులు, మీ-సేవ దరఖాస్తులను రెవెన్యూ అధికారులు సర్వే చేస్తున్నారు. ఈ సర్వేలో యాప్ అనేక రకాలుగా ఇబ్బంది పెడుతోంది. దీంతో అధికారులు సమస్యను ఫొటో తీసి జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారులకు పంపిస్తున్నారు. అనంతరం సమస్యలను కమిషనర్ కార్యాలయానికి పంపిస్తున్నారు.పిల్లల వివరాలను యాప్ ఒక్కోసారి తీసుకోవడం లేదు : కొత్తగా రేషన్ కార్డు నమోదు కోసం వచ్చిన దరఖాస్తుల్లో భార్యభర్తల పేర్లు వారి తల్లిదండ్రులకు చెందిన పాత కార్డుల్లో ఉంటున్నాయి. వాటిని తొలగించుకుంటేనే కొత్త రేషన్? కార్డుల్లో పేర్ల నమోదుకు వీలు అవుతుంది. కానీ చాలా మంది పాత రేషన్ కార్డుల్లో ముందే పేర్లు తొలగిస్తే రేషన్ బియ్యం బంద్ అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొత్త రేషన్ కార్డులు ఎప్పుడు జారీ చేస్తారో రాష్ట్ర ప్రభుత్వం చెప్పకపోవడంతో పాత రేషన్? కార్డుల్లో పేర్లను అలాగే ఉండాలని అనుకుంటున్నారు. సర్వేలో కొన్ని చోట్ల కుటుంబసభ్యుల పేర్లను రేషన్ కార్డుల్లో చేర్చే ప్రక్రియకు కూడా అంతరాయం ఏర్పడుతోంది. పిల్లల వివరాలను యాప్ ఒక్కోసారి తీసుకోవడం లేదని సమాచారం.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకు వెళ్తాం :**



ఇప్పుడు చేస్తున్న సర్వేలో చేర్పులు, మార్పులను క్షేత్ర స్థాయిలో చేసేలా యాప్‌ను రూపొందిస్తే బాగుంటుంది. దరఖాస్తుదారుల ఎదుటే పాత రేషన్ కార్డుల నుంచి పేరు తొలగించి వెంటనే కొత్త రేషన్ కార్డులో చేరిస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ఈ విషయమై కామారెడ్డి జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి మల్లికార్జున్ బాబు మాట్లాడుతూ సమస్యలు లేని దరఖాస్తులను వెంటనే లాగిన్ చేసి కమిషనర్‌కు పంపిస్తున్నామని అన్నారు. పాత రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నవారి విషయం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ముందుకు వెళ్తామని తెలిపారు.

## జేడీ వాన్స్ ఇండియా టూర్

### వీసాల ఇష్యును లేవనెత్తనున్న భారత్ E

### అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు

4లో..

**టీ మీడియా, ఏప్రిల్ 20, ఢిల్లీ బ్యూరో :** విద్యార్థుల వీసాల రద్దు విషయంలో అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న వేళ ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద ఈ విషయాన్ని గట్టిగా ప్రస్తావించే అవకాశం ఉంది. అగ్రరాజ్యంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విదేశీ విద్యార్థుల వీసాలను చిన్న కారణాలు చూపుతూ రద్దు చేస్తుండడంపై నిరసన వ్యక్తం చేయాలని నిపుణులు కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నారు.

## జపాన్ లో రైజింగ్ టీమ్

### కిటాక్యుషులో సాంప్రదాయ స్వాగతం

4లో..

**టీ మీడియా,ఏప్రిల్ 20,హైదరాబాద్ బ్యూరో:** ప్రఖ్యాత కిటాక్యూషు నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ బృందానికి స్థానిక జపనీస్ సాంప్రదాయ రీతిలో సాదర స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి గారితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, రాష్ట్ర అధికారులకు కిటాక్యూషు నగర మేయర్

## ప్రజాప్రతినిధుల ఇసుక దందా

2లో..

# ప్రజాప్రతినిధుల ఇసుక దందా

- ఐదు జిల్లాల్లో 17 మంది

**టి మీడియా, ఏప్రిల్ 20,అమరావతి బ్యూరో :**
ఇసుకలో నేతల జోక్యంపై ఇటీవల ప్రభుత్వానికి గనులశాఖ నివేదిక - 17 మంది ప్రజాప్రతినిధులు పాత్రధారులుగా ఉన్నట్లు వెల్ల: ఇసుక తవ్వకాల్లో 17 మంది ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకుంటున్నట్లు ప్రభుత్వ నివేదికలో తేలింది. తవ్వకం ఖర్చుతోనే సరఫరాకు ప్రభుత్వం ఏర్పాట్లు చేశారు. అయితే నేతల మద్దతుతో టన్నుకు 200 నుంచి 300 రూపాయల వరకు అదనపు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. కొనుగోలుదారుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన గనులశాఖ ఈ మేరకు దానికి సంబంధించి నివేదిక అందించింది. ఇసుక తవ్వకాల్లో ప్రజాప్రతినిధుల దందా: అతి తక్కువ ధరతో ఎటువంటి భారం లేకుండా ప్రజలకు ఇసుక లభించేలా కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తుంటే కొందరు ప్రజాప్రతినిధులు దీన్ని ఓ ఆదాయ వనరుగా చూస్తున్నారు. ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తూ ముక్కుపిండి అదనపు ధరలు వసూలు చేస్తున్నారు. వాళ్లు చెప్పిన ధరకే విక్రయాలు జరిగేలా చూస్తున్నారు. కొందరు ప్రజాప్రతినిధులు నేరుగా జోక్యం చేసుకొని మరీ గుత్తేదారుల ద్వారా దందా నడిపిస్తుంటే, మరికొందరు పరోక్షంగా భాగస్వాములవుతున్నా ప్రభుత్వానికి గనులశాఖ నివేదిక: ఇసుకలో నేతల జోక్యంపై ఇటీవల గనులశాఖ ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. 17 మంది ప్రజాప్రతినిధులు ఇందులో పాత్రధారులుగా ఉన్నట్లు వెల్లడించింది. గత ప్రభుత్వ హయాంలో రీచ్‌లో టన్ను ఇసుక



రూ.475తో విక్రయించారు. అదే నిల్వ కేంద్రాల్లోనైతే ఇంకా అధికంగా ఉంటుంది. అంగదువల్ల ప్రజలకు ఇది ఎంతో భారంగా ఉండేది. దీన్ని అదునుగా చేసుకుని కొద్ది మంది స్వార్థపరులు కొన్ని రీచ్‌లను మాత్రమే తెరిచి కృత్రిమ కొరత సృష్టించేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చింది. మందు సీనరేజ్ ఫీజు, నిర్వహణ ఖర్చులను వసూలు చేసేవారు.ఆ తరువాత ప్రభుత్వం సీనరేజ్ ఫీజును సైతం రద్దు చేసింది. దీంతో ధరలు తగ్గాయి. కూలీలతో తవ్వకాలు జరిపే రీచ్‌లో టన్నుకు రూ.130 వరకు, దానికి గుత్తేదారు ఖర్చు, నిర్వహణ వ్యయంతో కూడా కలిపి టన్ను రూ. 180- 200 ధరకే ఇసుక సరఫరా కావాలి. సెమీ మెకనైజ్డ్ రీచ్‌ల్లో గుత్తేదారుకు టన్నుకు రూ. 30-35 తో పాటు, నిర్వహణ ఖర్చులు కలిపి రూ. 80-100 ధరకే విక్రయించాలి. అయితే అన్ని రీచ్‌లలోనూ సగటున టన్నుకు అదనంగా రూ. 200-300 వరకు రాబడుతున్నారు.ఆ 5 జిల్లాల్లో ప్రజాప్రతినిధుల జోక్యం: రాష్ట్రంలో ఐదు ఉమ్మడి జిల్లాల పరిధిలో ప్రజాప్రతినిధుల జోక్యం ఎక్కువగా ఉంది. ఇసుక రీచ్‌లు అధికంగా ఉన్న ఉమ్మడి తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు, శ్రీకాకుళం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు చెందిన నేతలు ఎక్కువగా ఇసుక వ్యాపారంలో ఉన్నారు. నేరుగా జోక్యం చేసుకుంటున్న 17 మంది ఈ జిల్లాల వారేనని గుర్తించారు. ప్రభుత్వం ఐవీఆర్ఎస్ కాల్స్ చేసి, అభిప్రాయాలు సేకరిస్తున్నప్పుడు అధిక ధరలు వసూలు చేస్తున్నారంటూ ఇసుక కొనుగోలుదారులు ఎక్కువ మంది చెబుతున్నారు. ఈ విషయంలో ఎవరెవరు జోక్యం చేసుకున్నారో ఆరా తీయాలని ప్రభుత్వం గనుల శాఖను ఆదేశించిందిజిల్లాల వారీగా ఎక్కువగా జోక్యం చేసుకుంటున్న ప్రజాప్రతినిధుల జాబితాను కొద్ది రోజుల కిందట గనులశాఖ ప్రభుత్వానికి అందజేసింది. రీచ్‌లో ఇసుక తవ్వి, ఒడ్డుకు చేర్చి, లారీల్లో లోడ్ చేసేందుకు గుత్తేదార్లను ఎంపిక చేసే సమయంలోనే ప్రజాప్రతినిధులు రంగంలోకి దిగారు. అనేక చోట్ల ఇతరులు బిడ్లు వేయనివ్వకుండా తమ వారికే టెండర్లు దక్కేలా చూసుకున్నారు. తక్కువ ధరతో ఇసుక తవ్వుతామని బిడ్లు దక్కించుకున్నాక రీచ్‌లోనే నేరుగా టన్నుకు రూ. 200-300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు.

## పలు కార్యక్రమంలో జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లాలో అదివారం వివిధ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి.వనపర్తి పట్టణం బ్రహ్మంగారి వీధిలో రిటైర్డ్ ఎంఈఓ జానంపేట లక్ష్మణ్ భార్య రాజేశ్వరి మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాజేశ్వరి పార్తివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. లక్ష్మణ్ ను ఓదార్చి బాధ నుంచి త్వరగా కోలుకోవాలని మనో ధైర్యం చెప్పారు. లక్ష్మణ్ కుటుంబ సభ్యులకి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యశాఖ సెల్ అధ్యక్షుడు నందిమల్ల యాదన్న, తదితరులు పాల్గొన్నారు. అనంతరం వనపర్తి పట్టణం 33వ వార్డ్ లో నాగేశ్వరరావు (కిట్టు) అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న చిన్నారెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. నాగేశ్వరరావు కుటుంబాన్ని ఓదార్చి ఇంటి పెద్ద దిక్కున కోల్పోవడం బాధాకరం కానీ ఆ బాధ నుంచి త్వరగా కోలుకోవాలని మనో ధైర్యం చెప్పారు. జర్నలిస్ట్ రవీందర్ గౌడ్ కొడుకు వివాహం వల్లపురెడ్డి రాంరెడ్డి గార్డెన్స్ లో అంగరంగ వైభవంగా జరిగింది. అట్టి వివాహానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై శ్రీకర్ గౌడ్ %ద% సుస్మిత లకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్ యాదవ్ , శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్,శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షుడు గోవింద్, కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్ బంధుమిత్రులు పాల్గొనడం జరిగింది. అనంతరం జానంపేట నరసింహారెడ్డికొడుకు వివాహం పెబ్బేర్ ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగింది. అట్టి వివాహానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై వరుణ్ కుమార్ రెడ్డి %ద% ప్రణయ్ శ్రీలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.





## ఘనంగా పోచమ్మ బోనాలు

**టీ మీడియా,ఏప్రిల్ 20,గోదావరిఖని :**
రామగుండం పారిశ్రామిక ప్రాంత గౌడ కుల బంధువుల దైవం,రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల సందర్భంగా ముందుగా ఆదివారం పోచమ్మ బోనం, పట్నం వేయడం,డప్పు సప్పుల తోటి డీజే బ్యాండ్లతోటి వందల సంఖ్యలో బోనం తీయడం జరిగినది.గౌడ కుల బంధువులందరూ పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమం లో 48వ డివిజన్ కార్పొరేటర్ పొన్నం విద్యా లక్ష్మణ్ గౌడ్,బొట్టు శ్రీనివాస్ గౌడ్,బిందె నాగభూషణం గౌడ్,రామ్మూర్తి గౌడ్, నాగుల సురేందర్ గౌడ్, సంపత్ గౌడ్,యాదగిరి గౌడ్,బాలరాజు గౌడ్,తాడూరి మురళి గౌడ్,శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,బుర్ర రాజయ్య గౌడ్,ఐరేని ప్రవీణ్ గౌడ్, దిలీప్ గౌడ్,సింగం మమత గౌడ్,అమృత రాజు ఫంక్షన్ హాల్ కోటేష్ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## మమత బెనర్జీ దిష్టి బొమ్మ దహనం

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**
బెంగాల్ లో జరుగుతున్న దాడుల గురించి హిందూ వాహిని పట్టణ శాఖ ఆధ్వర్యంలో శివాజీ చౌరస్తా నందు బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ యొక్క దిష్టి బొమ్మ దహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కో కన్వీనర్ మూర్తి మాట్లాడుతూప్రపంచంలో అన్ని దేశాల్లో ప్రభుత్వాలు ప్రజల మధ్య ఐక్యతను ప్రగతి తీసుకొచ్చి అభివృద్ధి దిశగా దూసుకొని పోతుంటే కొంత మందిని రాజకీయ నాయకులు మాత్రం ఓటు బ్యాంకు రాజకీయం చేస్తూ హిందువులను చంపించి అణిచి వేయాలని చూస్తున్నారు.అంతే కాకుండా దేశం లో వక్ఫ్ మీద అవగాహన కల్పించే మంత్రులే మరణఖండ హెూమానికి దారి తీస్తున్నారు మమత బెనర్జీ. అంతే కాదు బెంగాల్ ను ఇస్లాం రాజ్యాంగా మార్చి దిశగా ప్రయత్నం చేస్తున్నారు .అక్కడ జరుగుతున్న హిందువుల పై దాడులను హిందూ వాహిని తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాం. అక్కడ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేస్తున్నాం లేని యెడల రాబోయే రోజుల్లో తీవ్రమైన పరిణామాలు అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.అని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ నంద ,కో కన్వీనర్ వెంకటేష్ , వినయ్, అర్జున్ , కార్తీక్ , సాయి, మణి , సంతోష్,భార్గవ్ , శ్రీకాంత్, తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, ఏప్రిల్ 20, మక్తల్:**
మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిని అకస్మాత్తుగా పరిశీలించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా వాకిటి శ్రీహరి. అనంతరం ఆస్పత్రిలోని రోగుల వద్దకు ఎమ్మెల్యే స్వయంగా వెళ్లి వారి వైద్య సేవలు సరిగ్గా అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. తరువాత ఆస్పత్రి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి ఆస్పత్రికి కావల్సిన అన్ని సదుపాయాలు గురించి సంబంధిత డాక్టర్స్ తో మాట్లాడుతూ, ఆస్పత్రి కి వచ్చే పేషంట్ల పట్ల నిర్లక్షం వహించకుండా సరైన వైద్యం అందించాలని డాక్టర్స్ ను ఆదేశించి ఎమ్మెల్యే. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పట్టణ అధ్యక్షులు రవికుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ గణేష్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్ గుప్తా మల్లేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు



## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**టి మీడియా, ఏప్రిల్ 20, ఆత్మకూరు:**
ఆత్మకూరు మండలం ఆరేపల్లి గ్రామంలో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల అనుసారం రేచింతల సింగిల్ విండో చైర్మన్ వి లక్ష్మీ కాంత్ రెడ్డి అధ్యక్షతన వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్ సీనియర్ నాయకులు రహమతుల్లా, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ తులసి రాజు,నల్గొండ శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. మరియు ఆరేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు సింగల్ విండో డైరెక్టర్లు గ్రామ రైతులు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

## సింగరేణి ప్రజా పార్క్ ప్రారంభించిన ఆర్జీవన్ జిఎం, ఎమ్మెల్యే

**టీ మీడియా,ఏప్రిల్ 20,గోదావరిఖని :**
రామగుండం నియోజకవర్గం లోని తిలక్ నగర్ డౌన్ లో రెండు ఎకరాల స్థలంలో 25 లక్షలతో కొత్తగా నిర్మించిన సింగరేణి ప్రజా పార్క్ ను ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్,ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్య అతిథిగా విచ్చేసి రెబెన్ కట్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం ఎస్.రాజ్ ఠాగూర్,సింగరేణి ద్వారా ఐదు కోట్లతో బీటీ రోడ్లు పనులు జరుగుతున్నాయి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్,సింగరేణి ప్రజా పార్క్ లొ 35,36,37,45 డివిజన్ సంబందించిన రిటైర్డ్ కార్మికులకుమహిళల కోసం,పేద ప్రజల కోసం 15 నుండి 20 లక్షలతో జిమ్ ఏర్పాటు చేస్తాం.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక 36వ డివిజన్ స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ గారు,సింగరేణి ఆర్జీవన్ డీజీఎం ఫారెస్ట్ ట్రీ.బి కర్ణ, ఆర్.జీవన్ ఎస్ ఇ సివిల్ కె.డి.ఎన్ వరప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,వివిధ విభాగాల అధ్యక్షులు,తాజా మాజీ కార్పొరేటర్లు ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...సింగరేణి కార్మికుల మరియు ప్రజల సంక్షేమం కోసం సింగరేణి కాలరీస్ కంపెనీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయం అని అభిప్రాయపడ్డారు. ఈ పార్క్ తో తిలక్ నగర్ పరిసర ప్రాంత ప్రజలకు వినోదాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమన్నారు.తిలక్ నగర్ కాలనీవాసుల కోరిక మేరకు సింగరేణి రామగుండం ఏరియా వన్ ఆధ్వర్యంలో సుమారు 25 లక్షల సాయంతో సింగరేణి ద్వారా సింగరేణి ప్రజా పార్కును మూడు నెలల్లో తక్కువ కాలంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు దీన్ని ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు.అదేవిధంగా రామగుండం ఇండస్ట్రియల్ ఏరియా కాబట్టి గోదావరిఖని సింగరేణి నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో సింగరేణి నగర అభివృద్ధి దేంగా సింగరేణి మరియు రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని అన్నారు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సింగరేణి సిఎస్ఆర్ నిధులుంచే అనేక అభివృద్ధి పనులను చేపట్టమన్నారు.





## రిటైర్డ్ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

- మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపూర్ జెడ్పిహెచ్ఎస్ లో ప్రధాన ఉపాధ్యాయుడిగా పని చేసి పదవి విరమణ పొందిన విష్ణు వర్ధన్ రెడ్డి దంపతులను మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో అత్యంత గౌరవ ప్రదమైనదని విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యాయ వృత్తికి గౌరవం తెచ్చడాని కొనియాడారు. అనేక మంది విద్యార్థులను ఉన్నతంగా ఎదిగేందుకు దోహదపడ్డాడని కొనియాడారు. వీరిని ఇతర ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ శ్రీనివాస్ రావు, యెసప్, జయంతరెడ్డి, నంది హిల్స్ కాలనీ వాసులు పోల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి ప్లాస్టిక్ సంచుల నివారణకు నాంది పలుకుతూ క్లాత్ సంచులను వినియోగంలోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతుల మీదుగా క్లాత్ సంచులను ప్రారంభింప చేశారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ నేటి కాలంలో ప్లాస్టిక్ వినియోగం అధికమైనది కావున పర్యావరణం పూర్తిగా నాశనానికి గురవుతున్న సందర్భంలో కోట్ల రవి క్లాత్ సంచులను వినియోగంలోకి తేవాలని మంచి కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామం అని అన్నారు. నేటి కాలంలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువ వినియోగించుకుంటున్నాం కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ వినియోగాన్ని తక్కువ చేసి రేపటి తరానికి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. మనిషి ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్లాస్టిక్ కు దూరంగా ఉండాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం ద్వారా కాలుష్యం ఏర్పడి వాతావరణంలో మార్పులు జరుగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన సభలు ఏర్పాటు చేయాలని అన్నారు.ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టడానికి పూనుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి, శిరీష ని చిన్నారెడ్డి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి లాయర్ బాబా,పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, అసెంబ్లీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ గద్దం వినోద్, వనపర్తి జిల్లాఏఐపిసి ఉపాధ్యక్షులు నాగర్జున, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, అబ్దుల్లా, జానంపేట నాగరాజు, ద్వారపోగు విజయబాబు, వెంకటయ్య ఈశ్వర్ రెడ్డి, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ

**టి మీడియా, ఏప్రిల్ 20, ముదిగొండ :**
ఆదివారం మధ్యాహ్నం ముదిగొండ మండల పరిధిలోని వల్లభి అంతర్రాష్ట్ర బోర్డర్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఖమ్మం పి. శ్రీనివాస్ రెడ్డి అసిస్టెంట్ కలెక్టర్...బోర్డర్ చెక్ పోస్ట్ నందు విధులు నిర్వహిస్తున్న మార్కెటింగ్ మరియు పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి చెక్ పోస్ట్ నందు వాహన తనిఖీ రికార్డులు పరిశీలించి వారిని అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వైపు ఎలాంటి వాహనాలు రాకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిబ్బంది కి పలు సూచనలు చేసిన అసిస్టెంట్ కలెక్టర్.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా చీర్ల జనార్దన్ సాగర్ నియామకం

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**
రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి చేతుల మీదుగా వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రం అందజేయడం జరిగింది. చీర్ల జనార్దన్ గత 20 సంవత్సరాల నుండి వనపర్తి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాసపురం గ్రామ ఉపసర్పంచ్ గా వనపర్తి అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పనిచేయడం జరిగినది . పార్టీ విధేయుడుగా ఉంటూ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా కాంగ్రెస్ పార్టీ ఆశయ సాధన కోసం కృషి చేశారు. దాని ఫలితంగానే వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ కి సహకరించిన ప్రతి ఒక్క నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా చీర్ల జనార్దన్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపురం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాములు యాదవ్, శ్రీరంగాపురం టౌన్ అధ్యక్షుడు గోవింద్, దాశరాజు భాస్కర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, మద్దిలేటి, మహేష్ గౌడ్, రామరాజు కురుమూర్తి , రాంచందర్ ,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



## గుడికి లక్ష రూపాయల విరాళం

**టీ మీడియా, ఏప్రిల్ 20 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో పెద్దమ్మ తల్లి గుడి పునర్నిర్మాణంలో భాగంగా జయలక్ష్మి ట్రేడర్స్ అధినేత తిరుపతి రెడ్డి తన వంతుగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు.పెద్దమ్మ తల్లి గుడి కమిటి అధ్యక్షులు మొగిలి శ్రీధర్ గౌడ్ కి లక్ష రూపాయలు విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ తో పాటు సభ్యులు మనివర్ధన్ రెడ్డి ఎస్టీ డీ శ్రీనివాసులు. శివానంద్,రవికుమార్ యాదవ్, గోపాల్ యాదవ్,యాదగిరి శెట్టి అక్షర స్కూల్ అధినేత నాగేష్, రమాకాంత్,వడ్లశ్రీను,రవీంద్ర,వెంకట్ రాములు, నరేందర్ నరసింహ, కోట్ల వెంకటేష్ మేస్త్రి బాలస్వామిబాలకృష్ణ,ఆనంద్,మాల రఘు పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారము

- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి చొరవ

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**
వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం వార్డు నెంబర్ 12 నందు ఎన్నో ఏళ్లుగా 33/11 కెవి విద్యుత్ లైను దాదాపు 30 ఇండ్ల పై అడ్డంగా ఉన్నది అట్టి విద్యుత్ లైన్ తో ఎన్నోసార్లు ప్రమాదాలు జరిగాయి. కాలనీ ప్రజలు బిక్కు బిక్కు మంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించారు. ఈదురు గాలులు విచడంతో 11 కెవి విద్యుత్తు తీగ తెగిపడటంతో అటుగా వెళు తున్న ఒక యువకుడు తృటిలో ప్రాణాలను కాపాడుకోవడం జరిగింది. అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాల్ నూతన నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికుడు షాక్ కు గురి కావడం జరిగింది. వేసవికాల సమయంలో కాలనీవాసుల దాహార్తి తీర్చడానికి వచ్చిన వాటర్ ట్యాంకర్ చిన్న రోడ్డు కావడంతో మలుపులో ట్యాంకర్ బోల్తా పడి పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ పై పడటంతో విద్యుత్ స్తంభం విరిగి ట్రాక్టర్ పై పడింది. ఆ సమయంలో విద్యుత్తు లేకపోవడంతో డ్రైవర్ చుట్టుపక్కల ఉన్న ప్రజలకు ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే దశాబ్దాల తరబడి ఎన్నో రకాల విద్యుత్ సమస్యలు వార్డుకు సరఫరా అయే ప్రధాన లైన్ కావడంతో రెగ్యులర్ గా జంపర్ పోయి తీగలు గాలిలో వేలాడుతూ ఉండేవి ప్రమాదకరమైన 33/11 కేవీ విద్యుత్ లైన్ ఇండ్లపై అడ్డంగా ఉండడంతో కాలనీ ప్రజలు నిత్యం ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవించే వాళ్ళము విద్యుత్ తీగలు కిందకు వాలి ఉండేవి మిద్దెపై ఎక్కడానికి నిత్యం భయపడే వాళ్ళము కొన్ని ఇండ్లకు కాంపౌండ్ వాల్ లోపల విద్యుత్ స్తంభాలు ఉండటం ద్వారా విద్యుత్ షాక్ వచ్చేది ఆ ఇంటి వారు వర్షం పడితే పక్క ఇళ్లలో తల దాచుకునే వారు ఇలాంటి సమస్యలతో నిత్యం 30 కుటుంబాల ప్రజలు నరకయాతన అనుభవించేవారు. ఇలాంటి సమస్యను గతంలో ఉన్న మాజీ శాసనసభ్యులకు, మంత్రులకు, ఎంపీలకు, విద్యుత్ అధికారులకు ఇతర ప్రజాప్రతినిధులకు ఈ యొక్క సమస్యను విన్నవించిన ఎవరు కూడా చెవిన పెట్టలేదు.వనపర్తి మున్సిపాలిటీలో రాజనగరం విలీనం అయినప్పటికీని కనీసం మున్సిపల్ బడ్జెట్ ద్వారా అయినా సమస్యకు పరిష్కరించాల్సి ఉండే కానీ రాజనగరం ప్రజలపై చిన్న చూపుతో విలీన గ్రామమైన రాజనగరం 12వ వార్డులో ఉన్న అతిపెద్ద సమస్యకు పరిష్కారం చూపలేకపోయారు ఎన్నికల సమయంలో రాజనగరం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి విద్యుత్ లైన్ మార్పుతో శాశ్వత పరిష్కారం చూపించి కాలనీ ప్రజలకు దేవుడయ్యారు. సమస్య పరిష్కారంతో వార్డు ప్రజలు కాలనీవాసులు యువకులు గ్రామ పెద్దలు ఇతర పార్టీల నాయకులు మహిళలు ప్రతి ఒక్కరూ విద్యుత్ లైన్ మార్పు పట్ల ఎమ్మెల్యే చూపిన ప్రత్యేక చొరవ పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి విషయమై విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు భవిష్యత్తు లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లక్ష్యంగా పనిచేస్తామని కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క పనులను త్వరగా పూర్తి చేయాలనీ అందుకు కృతజ్ఞతగా ఎమ్మెల్యే కి అభినందన సభ ఏర్పాటు చేసి కాలనీకి మేఘా రెడ్డి పేరు నామకరణం చేస్తామని కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో రాజానగరం రాజేష్, గుద్దేటి బాలస్వామి, మద్దెల కర్ణాకర్, మళ్ళీపెద్ది నాగరాజు, మంద యాదగిరి, ఆంజనేయులు మంద వెంకటమ్మ, గుద్దేటి ఆశన్న, శ్రీనివాసులు, మంద ఈదన్న కాలనీ వాసులు వార్డు ప్రజలు మల్లి పెద్ది హేమావర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# కాస్ట్రోల్ యాక్టివ్ ఇంజిన్ ఆయిల్

- అతి తక్కువ ధర రూ.220కే

**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్:**

నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారుచేసి దానికి పెద్ద పేరున్న కంపెనీ పేరు వేసి అక్రమంగా సంపాదిస్తున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్ జోన్ టీమ్ మీర్‌చౌక్ పోలీసులతో కలిసి నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 710 లీటర్ల నకిలీ ఇంజిన్ ఆయిల్, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. దీని మొత్తం విలువ దాదాపు రూ.3 లక్షల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మేరకు ఇలా అక్రమంగా సంపాదిస్తూ జనాలకు కల్తీ వస్తువులు అమ్ముతూ మోసం చేస్తున్న ముఠాలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే..కాస్ట్రోల్ యాక్టివ్ ఇంజిన్ ఆయిల్ లేబుల్స్ అతికించి నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ, అమ్మకంలో పాలుపంచుకున్న షేక్ ఖయ్యూమ్ అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. కమిషనర్ టాస్క్ ఫోర్స్, సౌత్ జోన్ బృందం మీర్‌చౌక్ పోలీసులతో కలిసి పక్కా సమాచారం మేరకు నకిలీ ఇంజిన్ ఆయిల్ గోడౌన్‌పై దాడి చేశారు. నిందితుడు నూర్ ఖాన్ బజార్‌లోని తన గోడౌన్ నుంచి అక్రమంగా కాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ లేబుల్స్ అతికించి డూప్లికేట్ ఇంజిన్ ఆయిల్ తయారు చేసి దుకాణాలకు పంపిణీ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. తద్వారా అక్రమ రీతిలో సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడ్డాడు. ఈ మేరకు అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అందె శ్రీనివాస రావు కేసుకు సంబంధించిన పూర్తి



వివరాలను తెలిపారు. నిందితుడు షేక్ ఖయ్యూమ్ హైదరాబాద్‌లో పుట్టి పెరిగాడు. స్థానికంగా బేగం బజార్ ప్రాంతంలో ఉంటున్నాడు. ఏడో తరగతి వరకు చదువు పూర్తి చేశాడు. మొదట్లో టెంపో వెహికల్ మెకానిక్‌గా పని చేశాడు. తర్వాత అతను నాంపల్లిలోని ఆటోమొబైల్ షాపులో లేబర్‌గా పని చేసి ఆటోమొబైల్ రంగంలో ప్రావీణ్యం సంపాదించాడు. దీంతో పాటు ఖయ్యూమ్ ఆటో కూడా తోలుతూ కొన్నేళ్లు జీవనం సాగించాడు. కానీ అతనికి ఈ సంపాదన సరిపోయేది కాదు. అతని సంపాదన తన కుటుంబాన్ని నడిపించడానికి చాలకపోవడంతో ఎలాగైనా అక్రమ దారిలో డబ్బు సంపాదించాలని, అందుకు మెరుగైన మార్గం ఏంటని ఆలోచించాడు. ఈ క్రమంలోనే మార్కెట్లో డిమాండ్ ఉన్న కాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ లేబుల్‌లను అతికించి నకిలీ ఇంజిన్ ఆయిల్‌ను విక్రయించాలని ప్లాన్ చేసుకున్నడు 5 నెలల క్రితం అతను నూర్ ఖాన్ వద్ద అద్దెకు ఓ గోడౌన్ తీసుకుని ఇంజిన్ ఆయిల్ వ్యాపారానికి సంబంధించి అన్ని ముడి పదార్థాలను సేకరించాడు. కాస్ట్రోల్ యాక్టివ్ ఇంజిన్ ఆయిల్ లేబుల్‌లు, బార్ కోడ్‌లు మొదలైన వాటిని సరిగ్గా అతికించి నకిలీది అని తెలియకుండా ఎలా వ్యాపారం సాగించాలో తెలుసుకున్నాడు. ఇంజిన్ ఆయిల్‌ను ఉత్పత్తి చేసి మార్కెట్లో కాస్ట్రోల్ ఇంజిన్ ఆయిల్ రేటు రూ.425 ఉండగా.. దాన్ని స్థానికంగా ఉన్న దుకాణాలకు అతి తక్కువ ధర రూ.220కే సరఫరాచేశాడు. ఈ విధంగా అక్రమంగా డబ్బు సంపాదిస్తూ జనాలను బురిడీ కొట్టిస్తూ వ్యాపారం సాగించాడు. అక్రమ ఇంజిన్ ఆయిల్ అమ్మకాలపై పక్కా సమాచారం మేరకు సౌత్ జోన్ టాస్క్ ఫోర్స్, హైదరాబాద్ మీర్‌చౌక్ పోలీసులతో కలిసి నూర్ ఖాన్ బజార్‌పై దాడి చేసి నిందితుడు షేక్ ఖయ్యూమ్ ను అరెస్టు చేసి, గోడౌన్ నుంచి మొత్తం సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సామాగ్రి 480 లీటర్ల నకిలీ కాస్ట్రోల్ ఇంజిన్ యాక్టివ్ ఆయిల్ కార్టన్లు, ఆరు పసుపు రంగు ఆయిల్ బారెల్స్ 30 లీటర్లు, 340 ఖాళీ పెట్టెలు, 340 కాస్ట్రోల్ యాక్టివ్ లేబుల్స్ స్టిక్కర్లు, 340 కాస్ట్రోల్ యాక్టివ్ క్యాప్స్, 340 కాస్ట్రోల్ బార్‌కోడ్ స్కానర్, ఒక బ్లూ డ్రమ్ కలర్ 50 లీటర్లు, ఒక ఐరన్ బాక్స్, 710 లీటర్ల నకిలీ కాస్ట్రోల్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఎస్.రాఘవేంద్ర, ఎస్ఐలు కె.నర్సిములు, ఎం. మహేష్, జి. ఆంజనేయులు, ఎన్. నవీన్ అండ్ టాస్క్ ఫోర్స్ సిబ్బందితో పాటు మీర్‌చౌక్ పోలీసుల పర్యవేక్షణలో ఈ దాడి జరిగింది. నిందితుడిని, స్వాధీనం చేసుకున్న సామాగ్రిని తదుపరి దర్యాప్తు కోసం హైదరాబాద్ మీర్‌చౌక్ పీఎస్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

# ఏరియా హాస్పిటల్‌గా ఆధునికరించాలి

- బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్

**టీ మీడియా, ఏప్రిల్ 20, సత్తుపల్లి:**



సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు సింగరేణి జె.వి.ఆర్ డిస్పెన్సరీని సందర్శించిన బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ , ఐ.ఎన్.టి.యు.సి నాయకులు. డిస్పెన్సరీ ఉద్యోగులతో పలు సమస్యలపై చర్చించారు. డిస్పెన్సరీని అన్ని వసతులతో కూడిన ఏరియా హాస్పిటల్ గా ఆధునికరించాలని తీగల క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించి సుమారు 20 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. 2014 లో సత్తుపల్లిలో సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరిని ఏర్పాటు చేశారు. డిస్పెన్సరీలో అనేక సమస్యల వల్ల ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని ముఖ్యంగా డిస్పెన్సరీలో మరియు సంజీవని అంబులెన్స్ లో కార్డియాక్ మానిటర్ ఏర్పాటు చేయాలని , డిస్పెన్సరీ కి వచ్చే ఉద్యోగులకు వెయిటింగ్ రూమ్ , డిస్పెన్సరీ స్టాఫ్ బైక్ షెడ్ , మ్యాన్ పవర్ , స్టాఫ్ నర్స్ , స్కావెంజర్ లను ఏర్పాటు చేయాలని కోరారు. సత్తుపల్లిలో జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి మరియు సింగరేణి సంస్థ అనుబంధ ప్రైవేట్ ఓబీ కంపెనీలలో సుమారు 3500 మంది కార్మికులు వారి కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. సింగరేణి సంస్థకే తలమానికంగా సత్తుపల్లి నుండి సుమారు 15 మిలియన్ టన్నులకు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. సంబంధిత సింగరేణి యాజమాన్యం , అధికారులు స్పందించి డిస్పెన్సరిని అన్ని వసతులతో ఆధునికరించి , ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , కోటేశ్వరరావు ( ఇంచార్జ్ ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) ఐ.ఎన్.టి.యు.సి కమిటీ నాయకులు పొట్టి కిరణ్ , రషీద్ , అశోక్ , సతీష్ , ప్రమీల ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు అని తెలియజేశారు.



## పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**టి మీడియా, ఏప్రిల్ 20, పినపాక ప్రతినిధి**

పినపాక నియోజకవర్గం లోని పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ఆయన అశ్వాపురం మండలంలోని, తుమ్మలచెరువు పంచాయితీలో కోరం వారి వీధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాయం లక్ష్మి, కోరం పొట్టమ్మ, కోరం కుమారి ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదార్లకు వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, అశ్వాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఓరుగంటి రమేష్ బాబు, కోమిటిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు వెంకటరమణ, ఆవుల రవి, వంకా సత్యనారాయణ, సామకూరి వెంకన్న, యువజన నాయకులు గొల్లపల్లి నరేష్, శశికాంత్, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారిన జీవితాలు మారుతలేవు

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**



వనపర్తి నియోజకవర్గ గ్రామీణ ప్రాంతాలలో ప్రజల సమస్య లను ప్రజా నాయకులు దయానంద్ ముదిరాజ్ అడిగి తెలుసుకున్నారు. పార్టీలు, ప్రభుత్వాలు మారుతున్న సామాన్య ప్రజల సమస్యలను పట్టించుకునే వారు లేరని వారి గోడును వెళ్ళి పుచ్చుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండు లక్షల రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని, విద్యార్థులకు స్కాలర్ షిప్ లు లేక తల్లిదండ్రుల పై అధిక ఆర్థిక భారం పడుతుంది. బీహార్ లో మా కుటుంబాలను పోషించుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఓట్లు వేసిన నాయకులకు ప్రజలు భయపడుతున్నారు. ప్రజా ప్రతినిధి అంటే చుట్టూ పది మ%శీ%ది ఖద్దరు బట్టలు, పెద్ద పెద్ద వాహనాలు ఉండాలనే విధంగా ప్రజలను తీసుకొచ్చారనీ తెలిపారు .ప్రజలు ప్రభుత్వ ఇచ్చిన ఉచిత పథకాలు హామీల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. అనంతరం దయానంద్ ముదిరాజ్, టీడీపీ సీనియర్ నాయకులు బొట్టు మన్యం కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చెన్న రాములు, జిల్లా అధ్యక్షులు కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూభారతి చట్టం పై అవగాహన సదస్సు

**టి మీడియా, ఏప్రిల్ 20, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండల కేంద్రంలోని తుళ్లూరి ఫంక్షన్ హాల్ లో సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు భూభారతి చట్టం 2025పైమండల రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ బి స్వర్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరవుతున్నట్లు తెలిపారు. మండలంలోని రైతులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## పల్లెలలో సమస్యల పరిష్కారం కోసం పోరాటం

- ఈనెల 22న మండల కార్యాలయం ఎదుట ధర్నా

**టీ మీడియా, ఏప్రిల్ 20, సింగరేణి (కారేపల్లి):**



ప్రభుత్వం పల్లెలకు నిధులు విధిలించక పోవటంతో సమస్యలతో కూనరిల్లుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్రలు విమర్శించారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సీపీఐ(ఎం) సర్వేలతో వెలికి తీస్తుందన్నారు. పల్లెలో పారిశుద్ధ్యం పడకేసిందని, అంతర్గత రహదారులు, సైడ్ డ్రైనేజీలు సరిగా లేక జనం అవస్థలు పడుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు దరఖాస్తులకే పరిమితమైనాయని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక అసంబద్ధంగా జరిగిందని, ఇల్లు లేని వారికి ఇందిర్మఇల్లు రాలేదన్నారు. రేషన్ కార్డులు ఇవ్వక పోవటంతో ప్రభుత్వ పథకాలు అందటం లేదన్నారు. రైతు రుణమాఫీ 40 శాతం మందికి ఇవ్వకుండా పూర్తి అయినట్లు ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. రైతు భరోసా పూర్తి కాలేదని, ఇందిరమ్మ ఆత్మీయభరోసా ఊసు ఎత్తటం లేదన్నారు. మహిళలకు రూ.2500 పై మంత్రుల నోటినుండి మాట రావటం లేదన్నారు. సీపీఐ(ఎం) సర్వేలో వెలికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తేనున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా ఈనెల 22న సింగరేణి మండల కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, కే.ఉమావతి, ముండ్ల ఏకాంబరం, అన్నారపు కృష్ణ, కరకపల్లి రాయమల్లు, పాసిన్ని నాగేశ్వరరావు, ఎస్‌కె.బందేలి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే ప్రజావాణి రద్దు

**టీ మీడియా, ఏప్రిల్ 20, పెద్దపల్లి :**

పెద్దపల్లి కలెక్టరేట్ లొ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో ఆదివారం పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసి ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆర్జేసి కృష్ణకు కల్వకుంట్ల కవిత పరామర్శ

**టీ మీడియా, ఏప్రిల్ 20, ఖమ్మం:**



జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్సీ ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తో కలిసి కాలి గాయం నుండి కోలుకుంటున్న ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు ఆర్జేసి కృష్ణ ను ఆదివారం పరామర్శి%శీ%చారు. ఈసందర్భంగా కృష్ణ పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోతు హరిప్రియ, బానోతు చంద్రావతి, మదన్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## డెడ్ స్టోరేజ్ జూరాల ప్రాజెక్టు

**టీ మీడియా ,ఏప్రిల్ 20, ఆత్మకూరు :**



ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని ముఖ్యమైన ప్రాజెక్టు జూరాలప్రాజెక్ట్. కృష్ణా నదిపై కట్టిన తొలి ప్రాజెక్టు ఇదే. జూరాల ప్రాజెక్టు నీటి నిలువలు అడుగంటిపోయాయి. నీటి నిల్వలు పూర్తిగా తగ్గి రెడ్ స్టోరేజ్ కి స్థాయికి వెళ్ళింది. వేసవికి ముందే నీటి నిలువలు తగ్గి రైతాంగానికి కష్టాలు తెచ్చి పెట్టింది. రైతులు ఇప్పటికే జూరాల ప్రాజెక్టుపై రెండుసార్లు ధర్నా చేశారు. జూరాల ప్రాజెక్టు కింద ఉన్న రైతుల కొరకు మంత్రుల బృందం కర్ణాటకకు వెళ్లి సీఎం ను కలిసి 5 టిఎంసిల నీరు విడుదల చేయాలని కోరగా కర్ణాటక ముఖ్యమంత్రి ఒప్పుకొని ఇంతవరకు నారాయణపూర్ డ్యామ్ నుండి ఒక్క టిఎంసి నీరు విడుదల చేశారు. ఇంకా నాలుగు టీఎంసీల నీరు విడుదల వారీగా విడుదల చేస్తామన్నారు. జూరాల ప్రాజెక్టు 9.30 టిఎంసి కాగా ప్రస్తుతం రెండు టీఎంసీలు కూడా లేదని అధికారులు అంటున్నారు. జూరాల ప్రాజెక్టులో సిల్ట్ అధిక శాతం ఉన్నందున ప్రాజెక్టు నీటి నిలువకు చాలా నష్టం కలుగుతుందని ప్రజలు అంటున్నారు. జూరాల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు పంటలకు నీరు ఇవ్వడం అసాధ్యం అని రైతులు అంటున్నారు.

# ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకునోటిఫికేషన్

- మంత్రి పొన్నం ప్రభాకర్

**టీ మీడియా, ఏప్రిల్ 20, హైదరాబాద్:**



టీజీఎస్ ఆర్టీసీలో కొలువుల జాతర ప్రారంభమైంది. త్వరలోనే ఆర్టీసీలో 3,038 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 3,038 ఉద్యోగాల భర్తీకి ఇప్పటికే ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, త్వరలోనే నోటిఫికేషన్ వేసి సాధ్యమైనంత త్వరలోనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తామని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తున్నామని మంత్రి గుర్తు చేశారు. తద్వారా ఆర్టీసీలో మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని, ఇప్పటి వరకు ఆర్టీసీలో 165 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని వెల్లడించారు. ఇప్పటికే మహాలక్ష్మి కోసం కొత్త బస్సులు కొనుగోలు చేశామని, ఇప్పుడు ఉద్యోగాల భర్తీకి ఆర్టీసీ సన్నద్ధం అయిందని మంత్రి పేర్కొన్నారు. మొత్తం 3,038 ఉద్యోగాల్లో 2,000 డ్రైవర్ పోస్టులు, 743 శ్రామిక్ పోస్టులు, 84 డిప్యూటీ సూపరింటెండెంట్ (ట్రాఫిక్) పోస్టులు, 114 డిప్యూటీ సూపరింటెండెంట్ (మెకానికల్) పోస్టులు, 25 డిపో మేనేజర్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ పోస్టులు, 18 అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ పోస్టులు, 23 అసిస్టెంట్ ఇంజినీర్ (సివిల్) పోస్టులు, 11 సెక్షన్ ఆఫీసర్ ( సివిల్) పోస్టులు, 6 అకౌంట్ ఆఫీసర్స్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ జనరల్ పోస్టులు, 7 మెడికల్ ఆఫీసర్స్ స్పెషలిస్ట్ పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ప్రజా పాలన ప్రభుత్వంలో నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ దాదాపు 60 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. ఇప్పుడు మరోసారి భారీ స్థాయిలో ఉద్యోగాల నోటిఫికేషన్లను క్యాలెండర్ ప్రకారం విడుదల చేయనున్నామని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని బాగా ప్రిపేర్ కావాలని సూచించారు. ఆర్టీసీలో సుదీర్ఘ కాలం తర్వాత ఉద్యోగాల భర్తీ జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఆర్టీసీ ఉద్యోగాలు భర్తీ చేయాలని భావించినప్పుడు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఆర్టీసీ ఉద్యోగాల నోటిఫికేషన్ ఆలస్యం అయిందని మంత్రి తెలిపారు. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ పూర్తి కావడంతో త్వరలోనే ఆర్టీసీ ఉద్యోగాలకు నోటిఫికేషన్ రాబోతుందని, దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## దేశ భవిష్యత్తు నిర్మాతలు ఉపాధ్యాయులే

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ,ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 20, వనపర్తి బ్యూరో :**





ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. శ్రీరంగాపురం మండల్ హెడ్ క్వార్టర్లో జిల్లా పరిషత్ హై స్కూల్ లో ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి పనిచేస్తూ ఆదివారం పదవి విరమణ సందర్భంగా వనపర్తి పట్టణ కేంద్రంలో కళ్యాణ్ సాయి గార్డెన్స్ లో ఆదివారం పదవి విరమణ అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు ముఖ్యఅతిథిగాహాజరై పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పదని, భావితరాలను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరాజు భాస్కర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఇందులో భాగంగానే ఉపాధ్యాయుల ప్రమోషన్లను, ట్రాన్స్ఫర్లను చేపట్టిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వనపర్తి పట్టణం కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన శ్రీరంగాపురం కాంప్లెక్స్ విష్ణువర్ధన్ రెడ్డి పదవి వివరణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వెంటనే ఉపాధ్యాయుల ప్రమోషన్లను ట్రాన్స్ఫర్లను పారదర్శకంగా చేపట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**టి మీడియా, ఏప్రిల్ 20, పినపాక ప్రతినిధి:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి,, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఆదివారం టిడిపి పినపాక మండల అధ్యక్షుడు తోట వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. సీఎం చంద్రబాబు పరిపాలనా దక్షతను, విజనరీ కలిగిన నాయకుడిగా, తెలుగు రాష్ట్రాల అభివృద్ధి కోసం చేసిన సేవలు, హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడిరెక్కల సత్యం, కొడిరెక్కల సమ్మయ్య, రెబ్బల వీరమోహన్ రావు, షేక్ నభి సాహెబ్, షేక్ పెంటు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## నా పెండ్లికి సీఎం రావాలి

- ఎమ్మెల్యేకు యువకుడి వినతి

**టీ మీడియా, ఏప్రిల్ 20,సింగరేణి(కారేపల్లి) :**



తన పెండ్లికి సీఎం రేవంత్‌రెడ్డి రావాలని సీఎం వచ్చిన రోజే తన పెండ్లి ముహూర్తంగా పెట్టుకుంటానంటూ యువకుడు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కు విన్నవించాడు. కారేపల్లి మండలం మేకలతండాకు చెందిన భూక్యా గణేష్ కు సీఎం రేవంత్‌రెడ్డి అంటే వల్లమాలిన అభిమానం. తనకు పెండ్లి సంబంధాలు కుదిరాయని తన పెండ్లికి సీఎం రేవంత్‌రెడ్డి రావాలని ఆకాంక్షను యువకుడు వెలిబుచ్చాడు. దానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ కృషి చేయాలంటూ గణేష్ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చాడు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే గణేష్ కోరికను సీఎం దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చారు.

## సమస్యలపై అలుపేరగని పోరాటాలు

- కారేపల్లి దుర్గాదేవి వర్ధంతి

**టీ మీడియా, ఏప్రిల్ 20, సింగరేణి (కారేపల్లి) :**



మహిళల సమస్యలపై కొండపల్లి దుర్గాదేవి అలుపేరగని పోరాటాలు చేసిందని ఐద్వా కారేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొండెబోయిన ఉమావతి అన్నారు. ఆదివారం కారేపల్లిలో అమరజీవి దుర్గాదేవి 3వ వర్ధంతిని నిర్వహించారు. దుర్గాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యే సాయుధ పోరాట యోధుడు కేఎల్ నర్సింహరావుకు సతీమణిగా అండదండలు ఉంటూ ఐద్వాలో కీలక భూమిక పోషించారన్నారు. మహిళ సంఘం నిర్మాణంలో దుర్గాదేవి పాత్ర వెలకట్టలేనిదన్నారు. ఆమె అనుసరించిన మార్గంలో మహిళ సమస్యల పరిష్కారంకు పోరాటాలు చేద్దామన్నారు. ఈకార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు ఇదిగాని శారద, చిత్తూరు రమాదేవి, మేకల మౌనిక,,రమ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బాడీ ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు

**టీ మీడియా, ఏప్రిల్ 20, వేంసూరు:**




వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు మరియు పరిసర ప్రాంతాలలో ప్రజల అవసరార్థం, మరణించిన వారి కోసం బాడీ ఫ్రీజర్ ఏర్పాటు కు దాత ముందుకు వచ్చారు. అడసర్లపాడుకు చెందిన పుచ్చకాయల రాధమ్మగారి జ్ఞాపకార్థం ఆమె భర్త వెంకటరెడ్డి గారు ఈ ఫ్రీజర్ బాక్స్ ను అందిస్తున్నారు. వివరాల కోసం నంబర్ 9951586965 – 9908966135 సంప్రదించాలని తెలిపారు..మరణించిన తమ కుటుంబ సభ్యుల కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వెంకటరెడ్డి తెలియజేశారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు చేయడానికి మరింత మంది ముందుకు రావాలని, పేద ప్రజల అవసరాలు తీర్చడానికి దోహదపడే ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన ఆకాంక్షించారు.

## ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ

**టీ మీడియా, ఏప్రిల్ 20, తల్లాడ:**



తల్లాడ మండల కేంద్రంలో పాస్టర్ పరంజ్యోతి అధ్యక్షతన ఆ సంఘ విశ్వాసుల సమక్షంలో ఆదివారం ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాల్గొన్న తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన సర్వస్వాన్ని కోల్పోయి చివరకు తన ప్రాణాన్ని కూడా పణంగా పెట్టి, నేడు తిరిగి లేచి, క్రీస్తు పూర్వం క్రీస్తు శకం అన్న విధానానికి నాంది పలికారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ముందుగా కేక్ కటింగ్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో:– బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వీర మోహన్ రెడ్డి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దుగ్గిదేవర వెంకటలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, నాయకులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, జి వి ఆర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి రద్దు

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల

**టీ మీడియా, ఏప్రిల్ 20,కొత్తగూడెం :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా జిల్లా వ్యాప్తంగా భూభారతి అవగాహన సదస్సులు నిర్వహించుటలో జిల్లా యంత్రాంగం మరియు అధికారులు నిమగ్నమై ఉన్నందున సోమవారం 21-04-2025 ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలందరూ గమనించి దరఖాస్తులు ఇవ్వడానికి ఐ డి ఓ సి కార్యాలయానికి రావద్దని సూచించారు.





# జపాన్ లో రైజింగ్ టీమ్

## కిటాక్యుషులో సాంప్రదాయ స్వాగతం

**టీ మీడియా,ఏప్రిల్ 20,హైదరాబాద్ బ్యూరో:** ప్రఖ్యాత కిటాక్యూషు నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ బృందానికి స్థానిక జపనీస్ సాంప్రదాయ రీతిలో సాదర స్వాగతం లభించింది. ముఖ్యమంత్రి గారితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, రాష్ట్ర అధికారులకు కిటాక్యూషు నగర మేయర్ కజుహిసా టకేచీ గారు ఆత్మీయ స్వాగతం పలికారు. ఒకప్పుడు జపాన్‌లో అత్యంత కాలుష్యపూరిత నగరంగా పేరుగాంచిన కిటాక్యుషులో గాలి, నీరు, నేల అన్నీ తీవ్ర కాలుష్యంతో కూరుకుపోయిన దుస్థితి ఉండేది. గత కొన్నేళ్లుగా ప్రభుత్వం అమలు చేసిన పరిరక్షణ విధానాలతో కిటాక్యూషు నగరం కోలుకుంది. ఇప్పుడు పర్యావరణ పరిరక్షణ, రీసైక్లింగ్ ఆవిష్కరణలు, సుస్థిరత పరంగా కిటాక్యూషు నగరం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. పర్యావరణ పునరుజ్జీవనానికి, సుస్థిర నగర అభివృద్ధికి ఒక ఆదర్శ నమూనాగామారింది. కాలుష్యం నుంచి బయటపడేందుకు కిటాక్యూషు నగరంలో అమలు చేసిన విధానాలను, ప్రస్తుతం పాటిస్తున్న జాగ్రత్తలను మేయర్ నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి గారికి వివరించింది.

# జేడీ వాన్స్ ఇండియా టూర్

## వీసాల ఇషప్యను లేవనెత్తనున్న భారత్ E

## అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు

**టీ మీడియా, ఏప్రిల్ 20, ఢిల్లీ బ్యూరో :** విద్యార్థుల వీసాల రద్దు విషయంలో అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్న వేళ ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం దృష్టిసారించింది. భారత పర్యటనకు వస్తున్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వద్ద ఈ విషయాన్ని గట్టిగా ప్రస్తావించే అవకాశం ఉంది. అగ్రరాజ్యంలోని పలు విశ్వవిద్యాలయాల్లో చదువుతున్న విదేశీ విద్యార్థుల వీసాలను చిన్న కారణాలు చూపుతూ రద్దు చేస్తుండడంపై నిరసన వ్యక్తం చేయాలని నిపుణులు కేంద్ర ప్రభుత్వానికి సూచిస్తున్నారు.



**టూర్ ప్లాన్ ఇలా**

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుటుంబసమేతంగా భారత్ పర్యటనకు రానున్నారు. సోమవారం నుంచి ఈ నెల24 వరకు ఆయన దేశంలోని పలు చారిత్రక ప్రదేశాలను సందర్శించనున్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు దిల్లీలోని పాలం వైమానిక స్థావరంలో దిగనున్న ఆయనకు కేంద్ర కేబినెట్‌లోని సీనియర్ మంత్రి స్వాగతం పలకనున్నారు. తొలుత దిల్లీలోని స్వామినారాయణ్ అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శిస్తారు.

**వాన్స్ దంపతులకు ప్రధాని మోదీ విందు**

అనంతరం చేనేత ఉత్పత్తులను విక్రయించే దుకాణాల సముదాయాన్ని సందర్శిస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించేందుకు సాయంత్రం ఆరున్నరకు లోక్‌కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని మోదీ నివాసానికి వాన్స్ చేరుకుంటారు. చర్చల తర్వాత వాన్స్ దంపతులకు ప్రధాని మోదీ విందు ఇవ్వనున్నారు. రెండోరోజు జైపుర్‌లో చారిత్రక ప్రదేశాలను వాన్స్ దంపతులు సందర్శించనున్నారు. ఈనెల 23న ఆగ్రాలో తాజ్‌మహల్‌ను సందర్శించి తిరిగి జైపుర్‌కు చేరుకుంటారు. 24న తిరిగి అమెరికా వెళ్లనున్నారు.

**ప్రస్తావించే అవకాశం**

అమెరికాలో విదేశీ విద్యార్థుల వీసాల రద్దు, ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న వేళ వాన్స్ భారత పర్యటనకు వస్తుండగా భారత్ ఈ రెండు అంశాలను ఆయనతో జరిగే చర్చల్లో ప్రస్తావించే అవకాశం ఉంది. ముఖ్యంగా భారత విద్యార్థుల వీసాల రద్దు అంశాన్ని ప్రముఖంగా ప్రస్తావించే అవకాశం ఉంది. భారత విద్యార్థుల వీసాలను రద్దు చేస్తూ అమెరికా యంత్రాంగం తీసుకున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు దారితీసింది.

వీసాల రద్దు కారణంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన కారణం లేకుండా విద్యార్థి వీసాలు రద్దు చేయడం సరికాదని విదేశీ వ్యవహారాల నిపుణుడు ప్రొఫెసర్ దెబాషిష్ చక్రబర్తి అన్నారు. ఈ అంశంపై భారత్ దౌత్యపరంగా నిరసన తెలపాలన్నారు. అమెరికాతో భాగస్వామ్యం ముఖ్యమైతే, భారత విద్యార్థుల ప్రయోజనాలను రక్షించటం అంతకన్నా ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

**327 మంది వీసాలను అకారణంగా రద్దు**

విదేశీ విద్యార్థులపై ఎలాంటి ఆరోపణలు లేకున్నా అమెరికా విదేశాంగ శాఖ, ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్- ఐ సి ఇ వారిని లక్ష్యంగా చేసుకుంటున్నాయని %ఖూ% ఇమ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ ఆరోపించింది. 327 మంది వీసాలను అకారణంగా రద్దు చేశారంటూ ఓ నివేదిక విడుదల చేసింది. 300 మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేశామని గతవారం అమెరికా విదేశాంగ మంత్రి రూబియో తెలిపారు. సామాజిక మాధ్యమాల తనిఖీ ద్వారా మరికొందరి వీసాలను రద్దు చేస్తామని చెప్పారు. మరోవైపు యు ఎస్ఇ మ్మిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ నివేదిక భారత విద్యార్థుల దుస్థితిని తెలియజేస్తోందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్ అన్నారు. భారత పర్యటనకు వస్తున్న వాన్స్ వద్ద ఆ అంశాన్ని గట్టిగా ప్రస్తావించాలని విదేశాంగ మంత్రి జైశంకర్‌ను జైరాంరమేశ్ డిమాండ్ చేశారు. రద్దైన వీసాల్లో సగం భారతీయ విద్యార్థులవేనని జైరాం రమేశ్ చెప్పారు. వీసాల రద్దుకు కారణాలు..అస్పష్టంగా ఉన్నాయని ఆక్షేపించారు.

**కోర్టుల్లో దావా**

వీసాల రద్దు అంశం తమ దృష్టికి వచ్చిందని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు. అమెరికాలోని భారత రాయబార కార్యాలయం విద్యార్థులకు సాయం అందిస్తోందని చెప్పారు. పాలస్తీనా అనుకూల నిరసనల్లో పాల్గొన్నారంటూ విదేశీ విద్యార్థులతో పాటు భారత్‌కు చెందిన విద్యార్థుల వీసాలను అమెరికా రద్దు చేస్తోంది. వీసా రద్దైతే నిర్బంధం లేదా డిపోర్టేషన్ ముప్పు పొంచి ఉంటుంది. దీంతో అనేక మంది విద్యార్థులు డీపార్ట్‌మెంట్ ఆఫ్ హెూంల్యాండ్ చర్యలపై కోర్టుల్లో దావా వేస్తున్నారు.

# బంజారాలకు రిజర్వేషన్ కల్పించికాంగ్రెస్

**-ఎంపీ రఘురాం రెడ్డి**



**టీ మీడియా,ఏప్రిల్ 20, మహబూబాబాద్:** జిల్లా మరిపెడ మండల పరిషత్ కార్యాలయ ప్రాగణం నందు శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ వేడుకల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారు పాల్గొన్నారు వారితోపాటు మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ డోర్నకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ తో కలిసి బంజారా ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారు మాట్లాడుతూ బంజారాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు 1975 కు ముందు లంబాడీలకు %ూ% రిజర్వేషన్ లేదని, స్వర్గీయ నూకల రామచంద్రారెడ్డి గారి ప్రత్యేక చొరవతో ఆనాటి ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ తో మాట్లాడి లంబాడీలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించడం జరిగిందని చెప్పారు బంజారాలు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడి భావి తరాలకు అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి నాయకులు నూకల అభినవ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, గంధసిరి అంబరీష్, పి రఘువీరారెడ్డి, కొంపెల్లి శ్రీనివాసరెడ్డి, భానోత్ రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు

# సాంకేతిక పరిజ్ఞానంతో దొంగను పట్టుకున్న పోలీసులు



**టీ మీడియా, ఏప్రిల్ 20, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల హనుమాన్ నగర్ లో ఆదివారం తెల్లవారుజామున ఒక ఇంట్లో కిటికీ దగ్గర చార్జింగ్ పెట్టిన సెల్ ఫోన్ ను దొంగ తీసుకొని వెళ్లడం జరిగింది. ఇంకొక ఇంట్లో కిటికీ దగ్గర నిద్రిస్తున్న మహిళ మెడలోని అందాద మూడు తులాల పుస్తెలతాడును దొంగలించడం జరిగింది. వెంటనే పోలీసులకు సమాచారం అందించగా సీసీఎస్ పోలీసుల సహకారంతో 24 గంటలు గడవకముందే దొంగను పట్టుకున్నట్లు ఏసిపి రవికుమార్ తెలిపారు. సిసి కెమెరాల ద్వారా దొంగను పట్టుకొని పుస్తలతాడు, మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి,ఆర్కెపి ఎస్సై రాజశేఖర్,కాసిపేట ఎస్సై ప్రవీణ్, సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ సుందర్ రావు,శ్రీనివాస్,సతీష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీలేరు నది లో ఇద్దరు యువకులు గల్లంతు





**టీ.మీడియా.ఏప్రిల్20.చింతూరు:** చింతూరు కు చెందిన ఆరుగురు యువకులు ఆదివారం కావడంతో, చింతూరు కు చెందిన మనోజ్ కుమార్, రవి, వడ్డాది సిద్ధార్థ, విఆర్ పురానికి చెందిన తెల్లం వెంకన్న బాబు, చింతూరు కు చెందిన నాగుల దిలీప్ కుమార్, సుగ్రీయ శీను అనే వ్యక్తులు చింతూరు సమీపంలోని సీలేరు నదికి విహార యాత్రకు వెళ్లారు. అందులో చింతూరుకు చెందిన నాగుల దిలీప్ కుమార్ (25) సుగ్రీవ శీను (25) అనే వ్యక్తులు సీలేరు నదిలో గల్లంతయ్యారు. చింతూరు ఐ టి డిఎ పి ఓ. అపూర్వ భరత్, చింతూరు ఏ ఎస్ పి పంకజ్ కుమార్ మీనా ఆదివారం రాత్రి సంఘటన స్థలాన్ని సందర్శించారు. అయినా ఆచూకీ తెలియ రాలేదు.

# కర్ణాటక మాజీ డీజీపీ హత్య



**టీ.మీడియా.ఏప్రిల్20. బెంగళూరు:** కర్ణాటక మాజీ డీజీపీ ఓం ప్రకాశ్ తన నివాసంలో రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు డీజీపీ ఒంటిపై కత్తి పోట్లను గుర్తించారు. ఈ క్రమంలో ఆయన భార్య పల్లవినే హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ప్రస్తుతం పల్లవిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. కాగా ప్రకాశ్‌కు ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో భార్యాభర్తలు తరచూ గొడవ పడుతున్నట్లు సమ్మాచారం. ఇక ప్రకాశ్ 2017లో పదవీ విరమణ పొందారు.

# చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ



**టీ మీడియా,ఏప్రిల్ 20,న్యూఢిల్లీ:** తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "నా మంచి స్నేహితుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు. భవిష్యత్ రంగాలపై దృష్టి సారించి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం ఆయన అవిశ్రాంతంగా కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయం. ఆయన దీర్ఘాయుష్షు, ఆరోగ్యవంతమైన జీవితం కోసం ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. కాగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు రానున్నారు. రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనులను ఆయన ప్రారంభిస్తారు. మూడు ఏళ్లలో అసెంబ్లీ, హైకోర్ట్, సచివాలయం, అమరావతి పనులు మొత్తం పూర్తయి తీరాల్సిందేనని, అందుకు సంబంధించిన పనులకు టెండర్లు పిలిచామని సీఎం చంద్రబాబు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ప్రధాని మోదీ శంకుస్థాపన అనంతరం రాజధాని అమరావతి పనులు ఊపందుకొన్నున్నాయి. మరోవైపు ఇప్పటికే రాజధాని నిర్మాణ పనులు జరుగుతోన్నాయి..

# ఆదివాసుల అభివృద్ధి పునరంకితం

**-ప్రజా ప్రభుత్వం మాది :మంత్రి సీతక్క**



**టీ మీడియా, ఏప్రిల్ 20,ఆదిలాబాద్ :** జల్, జంగల్, జమీన్ నినాదంతో తమ ప్రభుత్వం ఆదివాసుల అభివృద్ధికి పాటుపడుతుందని, పోలీస్ కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునే బాధ్యత తమపై ఉందని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) అన్నారు. 44 ఏళ్ల కిందట ఇంద్రవెల్లి కాల్పుల్లో మృతి చెందిన గిరిజనులను స్మరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా ఆదివారం సంస్మరణ సభ నిర్వహించింది. ఈ సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద మంత్రి సీతక్క ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాల్పుల్లో మృతి చెందిన 15 కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ట్రైకార్ పథకం కింద ట్రాక్టర్లు వ్యవసాయ పనిముట్లు స్వయం ఉపాధి యూనిట్లను మంజూరు చేశారు.

**పోడు భూములకు పట్టాలు కల్పిస్తాం**

భూమి కోసం భుక్తి కోసం పోరాడిన ఆదివాసులకు హక్కులతో పాటు వారి ఆశయాల సాధన కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సీతక్క అన్నారు. సంస్మరణ సభలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంద్రవెల్లి నుండే సమర శంఖం పూరించి అధికారంలోకి రావడం జరిగింది అన్నారు. పోలీసుల కాల్పుల్లో మృతి చెందిన కుటుంబాలను ఆదుకోవడంతోపాటు మారుమూల గిరి గ్రామాల్లో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తామన్నారు. ఇంద్రవెల్లి సంస్కరణ సభకు గతంలో పాలకులు నిషేధజ్ఞలు విధించి కనీసం నివాళులు అర్పించకుండా అడ్డుకున్నారని అన్నారు. పలు గ్రామాలకు రోడ్ల విషయంలో కేంద్రంతో మాట్లాడి అనుమతులు సాధిస్తామని అన్నారగిరిజనుల బతుకులు మార్చేది ఎప్పుడు..?అడవులను నమ్ముకొని జీవిస్తున్న ఆదివాసుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని గిరిజన సంఘాల నేతలు అన్నారు. గిరిజన అమరవీరుల ఆశయాలు సాధించాలంటే కుటుంబానికి 5 ఎకరాల భూమి, ప్రభుత్వ ఉద్యోగం, సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాలకులు మారిన తమ బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అడవుల నుండి ఆదివాసులను వెలగొట్టేందుకు పాలక ప్రభుత్వాలు కుట్ర పన్ను తున్నాయని ఆరోపించారు. కనీసం చేనులో బోర్ వెయ్యాలన్న అటవీ అధికారులు అనుమతి ఇవ్వడం లేదని, రోడ్ల సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నామని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడెం నగేష్, ఎమ్మెల్యేలు వెడమ బొజ్జు, ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండెవిటల్, మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తిరుపతి, మాజీ ఎంపీ సోయంబాపు రావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,ఆదివాసీ సంఘాల నేతలు జగ్గారావు, దుర్గ మేడి , కనకతు కారం, బొంత ఆశా రెడ్డి, ప్రభాకర్, ఐటీడీఏ పీఓ కుషబ్బు గుప్తా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఏఎస్పీ కాజల్ పాల్గొన్నారు.

# నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తా

**-ఎంపీ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి**



**టీ మీడియా,ఏప్రిల్ 20,ఖమ్మం:** నెల నెల వెన్నెల అభ్యుదయ సంస్కృతిక కదంబం ఖమ్మం కళాపరిషత్ మరియు ప్రజా నాట్య మండలి ఖమ్మం జిల్లా కమిటీ వారి సహకారము తో అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాద్ కళాసాంకృతిక సంస్థ ఖమ్మం వారి ఆధ్వర్యంలో భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ వారిచే 93 వ నెల నెలా వెన్నెల -హక్కు నాటిక ప్రదర్శన కార్యక్రమాన్ని ఈ సాయంత్రం ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డిగారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ 93 నెలలుగా నెల నెలా వెన్నెల కార్యక్రమాన్ని కొనసాగించడం అభినందనీయం అన్నారు. నేడు కనుమరుగవుతున్న నాటక రంగాన్ని బతికించాలని ఎన్నో అడ్డంకులు ఎదురైనా వాటిని ఎదుర్కొంటూ నాటక రంగాన్ని బ్రతికిస్తున్న నిర్వాహకుల కృషి అభినందనీయం అన్నారు. ఖమ్మం కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లి భక్త రామదాసు కళాక్షేత్ర అభివృద్ధికి మరియు నాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో నాటక రంగ రక్షణకు ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని అభయమిచ్చారు. హక్కు నాటిక ప్రదర్శనను ప్రేక్షకులతో కలసి వీక్షించారు తర్వాత పలువురు కళాకారులకు బహుమతులు అందజేశారు. నెల నెల వెన్నెల కార్యక్రమా నిర్వాహకులు ఎంపీ గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యకులు మోటామర్రి జగన్మోహన్ రావు , కార్యదర్శి అన్నబత్తుల సుబ్రమణ్యకుమార్, కె దేవేంద్ర, డా. నాగబతిని రవి, నామ లక్ష్మీ నారాయణ, వేముల సధానంద్ మరియు ప్రముఖ న్యాయ వాదులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి , స్వామి రమేష్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కంపాటి వెంకన్న , పాప నాయక్ , యం. డి మాజీద్ కానుగులు రాధాకృష్ణ తదితుర్లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సాగుతున్న పాలన

**- 72.33 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- చేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**





**టీ మీడియా,ఏప్రిల్ 20,మధిర :** ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లా,మధిర నియోజకవర్గం,మధిర మండలంలోని పలు గ్రామాల్లో రూ. 72.33 కోట్ల అభివృద్ధి పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు అభివృద్ధితోనే మెరుగుపడతాయని భావిస్తున్న ప్రజా ప్రభుత్వం వ్యవసాయం, విద్య, వైద్యానికి పెద్దపీట వేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నదని వివరించారు. రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా మధిర ను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఆదివారం హైదరాబాద్ ప్రజా భవన్ నుంచి రోడ్డు మార్గం ద్వారా మధిర మండలం సిరిపురం గ్రామానికి చేరుకున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు గ్రామ శివారులో మహిళలు మంగళ హారతులు పట్టి స్వాగతం పలికారు. జూనియర్ కళాశాల ప్రాంగణం వరకు దారి వెంట బంతిపూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామస్తులను కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఆప్యాయంగా పలకరిస్తూ వారికి యోగక్షేమాలు అడుగుతూ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముందుకు సాగారు. అనంతరం 471 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యాం పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా గ్రామంలో 500 లక్షల రూపాయలతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన సముదాయానికి,1137.21 లక్షల రూపాయలతో ఐటిఐ కళాశాల భవన సముదాయానికి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత సిరిపురం గ్రామం నుంచి మహాదేవపురం గ్రామానికి చేరుకుని వైరా రివర్ పై మహాదేవపురం వద్ద 1213.95 లక్షల రూపాయలతో నిర్మాణం చేసిన మహాదేవపురం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి రైతులకు అంకితం చేశారు. ఈ పథకం ద్వారా 16.40 క్యూసెక్కుల నీటిని వైరా నది నుంచి వచ్చి పోయడం వల్ల 952 ఎకరాల వ్యవసాయ భూములు సస్యశ్యామలం కానున్నాయి. ఇది కేవలం నీటి సరఫరా మాత్రమే కాకుండా, రైతు జీవితాల్లో ఒక దీర్ఘకాలిక మార్పుని తీసుకురానుంది. అదే విధంగా ఈ ప్రాజెక్టు వలన రైతు కష్టానికి ఫలితంగా పండిన పంటలు, వృద్ధి చెందిన ఆదాయం, మెరుగైన జీవన ప్రమాణాలు అభివృద్ధి చెందనున్నాయి. అనంతరం అక్కడి నుంచి రాయపట్నం గ్రామానికి వైరా రివర్ కుడి కాలువపై రాయపట్నం గ్రామం వద్ద 1906 లక్షల రూపాయలతో 1079 ఎకరాలకు సాగునీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు శంకుస్థాపన చేశారు. అక్కడి నుంచి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకుని క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తికావడానికి క్యాలెండర్ ఫిక్స్ చేసుకొని వారం, 15 రోజులు, నెల రోజులు పనుల పురోగతి లక్ష్యం నిర్దేశించుకుని దానిని చేరుకోవాలని సూచించారు. అనంతరం అంబారుపేట గ్రామానికి చేరుకుంటారు. అంబారుపేట గ్రామంలో మధిర నుంచి ములుగుమాడు వయా నిదానపురం గ్రామం వరకు 2500 లక్షల రూపాయలతో విస్తరిస్తున్న ఆర్ అండ్ బి రోడ్డు పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.